బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని వినతి

వికారాబాద్, జూలై 21 : ముదిరాజ్ సామాజిక వర్గం బీసీ డీ నుంచి బీసీఏ లోకి మార్చాలని వికారాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కులకచర్ల, జూలై 21: మండల పరిధిలోని పుట్టపహాడ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1993-94 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మర్పల్లి, జూలై 21 : మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దన్నారు. ప్రయాణ సమయంలో వాహనదారులు జాగ్రత్తలు వహించాలని, వాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంటుందన్నారు. పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు వాగుల వైపు వెళ్లకుండా జాగ్రత్త పడాలన్నారు.. విద్యుత్ స్తంభాలు తడిగా ఉంటాయని వాటిని తాకకూడదన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ఉండకూడదని సూచించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పూడూరు, జూలై 21: హైదరాబాద్-బీజాపూర్ హైవే రోడ్డు పక్కనే ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. చన్గోముల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పూడూరు మండల పరిధిలోని మీర్జాపూర్ స్టేజీ సమీపంలోని హైవే రోడ్డు పక్కనే మృతి చెందిన వ్యక్తి 28 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసులో ఉంటారని తెలిపారు. మృతుడి ఒంటిపై గ్రీన్ బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ పాయింట్ ఉంది. మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు, అతని ఆచూకీ చెందిన ఆధారాలు లేవని పేర్కొన్నారు. శవ పంచనామ నిర్వహించిన అనంతరం వికారాబాద్ ప్రభుత్వ దవఖానలో శవాన్ని భద్ర పరిచినట్లు తెలిపారు. ఎవరైనా తప్పిపోయిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు అనుమానం ఉంటే చూడొచ్చని ఎస్సై తెలిపారు. ఇతర పోలీస్ స్టేషన్‌లో తప్పిపోయినట్లు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చూస్తామని తెలిపారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

బొంరాస్‌పేట, జూలై 21 : ఈ ఏడాది జూన్ 28వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు, గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేయలేకపోయిన రైతులు ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో బీమా చేసుకున్నా ఆధార్‌లో, లేదా నామినీ చనిపోతే మార్పులు చేసుకోవడానికి ఈ నెల 30వ తేదీ వరకు అవకాశం ఉందని ఏవో తెలిపారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసు పుస్తకం లేదా తాసిల్దార్ డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్సులను ఏవోకు గాని ఏఈవోల సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలని అనురాధ తెలిపారు. 14 ఆగస్టు 1965 నుంచి 14 ఆగస్టు 2006 మధ్య పుట్టిన రైతులు మాత్రమే రైతుబీమాకు అర్హులని ఏవో తెలిపారు.

కొడంగల్: రైతుభీమా పథకాన్ని రైతులు ధరఖాస్తులు అందించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి ఏడీఏ శంకర్‌రాథోడ్ తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల మధ్యగల రైతులు రైతుబీమాకు అర్హులని, పట్టాపాస్‌బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు జతచేసి ఏఈవోలకు అందజేయాలని సూచించారు.

కులకచర్ల : రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కులకచర్ల మండల వ్యవసాయాధికారి డాక్టర్ వీరస్వామి తెలిపారు. రైతు పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్, రైతు బీమా దరఖాస్తు ఫారంలు స్వయంగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి ఆగస్టు 5వ తేదీలోగా అందజేయాలని తెలిపారు. ఇంతకు ముందు నమోదు చేసుకున్న రైతులు ఎవరైనా సవరణలు ఉంటే సరిచేసుకోవాలని అన్నారు. ప్రమాద వశాత్తు నామిని చనిపోయినా, కొత్తనామిని మార్పు కోసం వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కుటుంబ కలహాలతో.. భార్యను, చిన్నారిని హత్య చేసి

రైలు కింద పడి తానూ ఆత్మహత్య

బొల్లారం, జూలై 21: కుటుంబ కలహాలతో భార్యను, 11 నెలల పాపను ఓ వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన ఆదివారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన గణేశ్ (37) డ్రైవర్. భార్య స్వప్న, ముగ్గురు పిల్లలతో కలిసి బోయిన్‌పల్లిలోని ఆర్యసమాజ్ వద్ద ఇల్లు అద్దెకు తీసుకొని ఉన్నాడు. కొద్ది రోజులుగా భార్యాభర్తలు గొడవపడుతున్నారు. ఇది గమనించిన ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయాలని హెచ్చరించాడు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో నిద్రిస్తున్న భార్యను, 11 నెలల చిన్నారి నక్షత్రకు వైరుతో ఉరిబిగించి దారుణంగా హత్య చేశాడు. అనంతరం బోయిన్‌పల్లి నుంచి సుచిత్ర వైపు వెళ్లే రహదారిలో ఉన్న రైల్వే ట్రాక్ వద్దకు చేరుకొని.. 100 డయల్‌కు ఫోన్‌చేశాడు. తన భార్య, పాపను హత్య చేశానంటూ పోలీసులకు చెప్పి.. ఫోన్ ఆఫ్ చేసి, రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు బోయిన్‌పల్లిలోని నివాసానికి వెళ్లి చూడగా.. భార్య, చిన్న పాప మరణించి ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ఘనంగా గురుపౌర్ణమి

పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో హోమం

మర్పల్లి సాయిబాబా ఆలయంలో

మర్పల్లి సాయిబాబా ఆలయంలో అన్నదానం..

బొంరాస్‌పేట, జూలై 21 : గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు. దుద్యాల మండల కేంద్రానికి సమీపంలోని పతంజలి యోగాశ్రమంలో ట్రస్టు సభ్యులు యజ్ఞం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఓంప్రకాష్ స్వామి మాట్లాడుతూ గురు పౌర్ణమి విశిష్టతకు భక్తులకు వివరించారు. కార్యక్రమంలో యోగాశ్రమం ట్రస్టు సభ్యులు మురళి, శ్రీనివాస ఆర్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు శ్యామలయ్య గౌడ్ హాజరయ్యారు. బొంరాస్‌పేట శ్రీ సంగమేశ్వర భక్త సమాజంలో సిద్ధయోగి చిత్రపటానికి శిష్య బృందం పూజలు నిర్వ హించి అన్నదానం నిర్వహించారు. దుద్యాల మండలంలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా హోమం నిర్వ హించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జయరాములు, మేనేజర్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మర్పల్లి: మర్పల్లి మండల కేంద్రంతో పాటు సిరిపురం, కుడుగుంట కోట్‌మర్పల్లి సాయిబాబా దేవాలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దేవాలయంలో ఉదయం ధ్వజరోహణం అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మర్పల్లిలో నిర్వహించిన పల్లకీ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూడూరు: ప్రతి ఒక్కరూ భక్తి బావం కలిగి ఉండాలని సాయి మందిరం ట్రస్ట్ నిర్వహకులు డాక్టర్ ఏఎస్ నారాయణ పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం హైదరాబాద్-బీజాపూర్ హై రోడ్డు పక్కనే ఉన్న సాయి మందిరంలో శ్రీరామలక్ష్మీ -నారాయణ దంపతుల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి పూజలు నిర్వహించారు. మందిరంలో షిర్డీ సాయిబాబా పారాయణం, యజ్ఞం, భక్తి ప్రవచనాలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ అనిత, కె.విజయ్ కుమార్, చంద్రమోహన్, అన్వర్, వెంకటేశంగుప్తా, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం దేవాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

పాంబండ దేవాలయం దగ్గర గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

చిత్తడిగా మారిన రోడ్డు.. ఇబ్బందులు పడ్డ వాహనదారులు

మర్పల్లి, జూలై 21: మర్పల్లి నుంచి పట్లూర్ వెళ్లే రోడ్డులో కల్వర్టు వద్ద వర్షానికి గుంతలు ఏర్పడి పూర్తిగా చిత్తడిగా మారి వాహనదారులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది.. కల్వర్టు సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. వర్షం కారణంగా వాహనాలను రోడ్డు పక్కన నిలపడంతో పాటు కల్వర్టుపై గుంతలతో చిత్తడిగా మారడంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాకపోకలు నిలిచి పోయాయి. రోడ్డుపై గుంతలను పూడ్చి బీటీ రోడ్డు వేయ్యాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మహంకాళి బోనాలకు పటిష్ట బందోబస్తు

అమ్మవారిని దర్శించుకున్న సిటీ కోత్వల్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ ఉజ్జాయినీ మహంకాళీ అమ్మవారి బోనాలకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ బందోబస్తును దగ్గరుండి సీపీ పర్యవేక్షించారు. సీపీ శ్రీనివాస్‌రెడ్డి, తన సతీమణితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మట్లాడుతూ.. అన్ని శాఖల సమన్వయం, 1500 మంది పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా షీ టీమ్స్, జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ టీమ్స్‌తో ప్రత్యేక నిఘా కొనసాగించినట్లు తెలిపారు. సీపీ వెంట నగర అదనపు పోలీస్ కమిషనర్లు విక్రమ్ సింగ్ మాన్, విశ్వప్రసాద్, నార్త్‌జోన్ డీసీపీ, టాస్క్‌ఫోర్స్ డీసీపీ ఉన్నారు.

'సెయింట్ ఆన్స్ స్కూల్'పై ఫిర్యాదు

కుత్బుల్లాపూర్, జూలై 21 : పేట్ బషీరాబాద్‌లోని సెయింట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యంపై పేట్ బషీరాబాద్ పీఎస్‌లో అల్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.శ్యాంబాబు ఫిర్యాదు చేశాడు. శనివారం స్కూల్‌లో పేరంట్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో వచ్చారు. దీంతో స్కూల్ ముందు ఉన్న జాతీయ రహదారి-44కి ఆనుకొని సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, సమావేశానికి పెద్ద సంఖ్యలో పేరెంట్స్ రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్టు ఎస్ఐ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. వాహనదారుల నుంచి అనేక ఫిర్యాదులు అందినట్టు వివరించాడు. ఈ మేరకు సెయింట్ ఆన్స్ స్కూల్ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ శ్యాంబాబు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక స్థానం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

కొడంగల్, జూలై 21: పీఆర్టీయూ (టీఎస్) బలోపేతానికి ప్రతి ఒక్కరం పాటుపడదామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్, ఎంఈవో రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మంజునాథ హాల్‌లో బదిలీపై వెళ్లిన, వచ్చిన వారితో పాటు ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులను పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి సంఘంలో ప్రత్యేక స్థానం ఉందని, ఆ గౌరవాన్ని ఎప్పటికీ కాపాడుకునే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం నుంచి పీఆర్టీయూ క్రీయాశీలక సభ్యత్వాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని, ఈ సభ్యత్వం పొందిన వారికి రూ.లక్ష ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షులు సులేమాన్, ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, నాయకులు అబ్దుల్ హక్, గౌరవ అధ్యక్షుడు ఏసురత్నం, జిల్లా బాధ్యులు హరిత, దినేష్‌సింగ్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు బీమప్పతో పాటు వీరేశం, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన ఎస్సై

బొంరాస్‌పేట, జూలై 21 : పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ విధానం ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. బషీరాబాద్ మండలానికి చెందిన నార్యానాయక్ మండలంలోని రేగడిమైలారంలో తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీనిపై బొంరాస్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ విధానం ద్వారా ట్రేస్ చేసి ఆదివారం బాధితునికి ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఏఎస్ఐ కమాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతి చెందిన వీఆర్ఏ కుటుంబానికి ఆర్థిక సాయం



బంట్వారం, జూలై 20 : మండల పరిధిలోని నాగ్వారం గ్రామానికి చెందిన వీఆర్‌వో బంటు మానయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ బాధిత కుటుంబానికి రూ 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ నగదును మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు అంజిలయ్యతో పాటు, ఇతర వీఆర్ఏలు నర్సింహులు, మశ్చందర్ తదితరులు మానయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

సైబరాబాద్‌లో చోరీ..

బెంగళూర్‌లో జీరో ఎఫ్ఐఆర్

సిటీబ్యూరో, జూలై 21 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్‌లో జరిగిన చోరీ ఘటనపై బాధితుడు బెంగళూర్‌లో ఫిర్యాదు చేయగా.. అక్కడి పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ కేసు దర్యాప్తు నిమిత్తం అక్కడి పోలీసులు తిరిగి సైబరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేయనున్నారు. వివరాలిలా ఉన్నాయి.. బెంగళూర్‌లోని వసంతనగర్‌కు చెందిన అపూర్వ్ ప్రకాశ్ ప్రైవేట్ ఉద్యోగి. ఈ నెల 9న గచ్చిబౌలిలోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో జరిగిన సదస్సుకు హాజరయ్యాడు. అయితే అతడి ల్యాప్‌టాప్, రూ.70 వేల నగదుతో కూడిన బ్యాగు చోరీకి గురయ్యింది. సదస్సు పూర్తయ్యే వరకు సాయంత్రం కావడం, బెంగుళూర్ వెళ్లేందుకు విమానం సమయం కావడంతో స్థానిక ఠాణాలో ఈ విషయంపై ఫిర్యాదు చేయలేకపోయాడు. బెంగళూర్‌లోని కూబన్ పార్కు పీఎస్‌లో తన బ్యాగ్ చోరీకి గురైనట్టు ఫిర్యాదు చేశాడు. కూబన్ పార్కు పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత అక్కడి పోలీసులు ఈ కేసును సైబరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ చేస్తున్నారు. సైబరాబాద్‌కు బదిలీ అయిన తరువాత.. గచ్చిబౌలి పీఎస్‌లో కొత్తగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నారు.

నాంపల్లి కోర్టుల సొసైటీ డైరెక్టర్‌గా

రవీందర్‌రెడ్డి గెలుపు

నాంపల్లి/రంగారెడ్డి కోర్టులు, జూలై 21 (నమస్తే తెలంగాణ): న్యాయవాదుల పరస్పర సహకార సంస్థ డైరెక్టర్లకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో నాంపల్లి కోర్టు డైరెక్టర్‌గా సీనియర్ న్యాయవాది రవీందర్‌రెడ్డి, రంగారెడ్డి కోర్టుకు తోర్నాల గిరి, సిటీ సివిల్ కోర్టుకు సునీల్, సికింద్రాబాద్ కోర్టుకు జి.వి.ఎస్. రామయ్యనాయుడు విజయం సాధించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్యాటరీ పరిశ్రమలో

భారీ దోపిడీ

కత్తులతో బెదిరించి 50 లక్షల నగదు చోరీ

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 21: కాటేదాన్‌లోని ఓ బ్యాటరీ పరిశ్రమలో దొంగలు పడి రూ.50 లక్షల నగదును దోచుకుపోయారు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన మహేంద్రకుమార్ కొంతకాలంగా కాటేదాన్‌లో పాత బ్యాటరీ పరిశ్రమను నిర్వహిస్తున్నాడు. రోజువారీ మాదిరిగానే షాపులో ఇద్దరు కార్మికులు నరేశ్ కుమార్, కృష్ణను ఉంచి.. మహేంద్రకుమార్ ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు పరిశ్రమ గేటుకు ఉన్న షెడ్‌ను కట్‌చేసి, లోనికి ప్రవేశించారు. అందులో ఉన్న నరేశ్‌కుమార్, కృష్ణను కత్తులతో బెదిరించి షాపులోని అల్మారాలో దాచిన రూ.50 లక్షల నగదును తీసుకొని పారిపోయారు. అక్కడున్న ఇద్దరు కార్మికులు ఈ విషయాన్ని యజమాని మహేంద్రకుమార్‌కు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన పోలీసులకు సమాచారమిచ్చారు. రాజేంద్రనగర్ డీసీపీ, ఏసీపీ, మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. కార్మికుల నుంచి వివరాలను సేకరించారు. అల్మారాలో నగదు ఉన్న విషయం తెలిసిన వారే ఈ దొంగతనం చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఎనిమిది మంది దొంగల అరెస్ట్

కత్తులు, గంజాయి, హషీష్ ఆయిల్ స్వాధీనం

వెంగళరావునగర్, జూలై 21: బల్కంపేట రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం, రథోత్సవాల్లో భక్తులను దోచుకునేందుకు పథకం వేసిన 8 మంది దోపిడీ దొంగలను గుర్తించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. ఈ నెల 9, 10వ తేదీల్లో జరిగిన బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవం, రథోత్సవాల సందర్భంగా పోలీసులు బల్కంపేటతో పాటు పరిసర ప్రాంతాలపై నిఘా పెట్టారు. ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వేర్వేరు ప్రాంతాల్లో ఎనిమిదిని అనుమానితులను పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మారణాయుధాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో నేరేడ్‌మెట్ వినాయకనగర్‌కు చెందిన కె. అర్జున్(20) వద్ద నుంచి 10 అంగుళాల పొడవైన కత్తి, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. బోయినపల్లి గౌతంనగర్‌కు చెందిన హరీశ్(24), బాలానగర్ రాజుకాలనీకి చెందిన కౌషిక్ (21) కూడా పట్టుబడ్డారు. హరీశ్‌పై సనత్‌నగర్ పీఎస్ పరిధిలో ఒక కేసు, కౌషిక్‌పై బాలానగర్ పీఎస్ పరిధిలో ఏడు కేసులు ఉన్నాయి. వీరి నుంచి 20 అంగుళాల పొడవైన బ్లేడ్, రెండు ద్విచక్ర వాహనాలు, 10 గ్రాముల చొప్పున ఉన్న రెండు గంజాయి ప్యాకెట్లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కవాడిగూడకు చెందిన సాయికుమార్(22)ను అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి 8 అంగుళాల కత్తిని స్వాధీనం చేసుకున్నారు. వీరితో పాటు గంజాయి, హషీష్ ఆయిల్ కలిగి ఉన్న బండ్లగూడ జాగీర్‌కు చెందిన బక్కని అరుణ్(19), సనత్ నగర్ శ్యామలకుంటకు చెందిన సయ్యద్ హమీద్ (23), ఎస్ఆర్ నగర్ సమీపంలోని బీకేగూడ పార్క్ వద్ద నివసించే కె.ప్రసన్న (31), బోరబండ ఎన్ఆర్ఆర్. పురం సైట్-3కి చెందిన గడ్డ ప్రణయ్ (19) వద్ద నుంచి కూడా గంజాయి, హషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంజాయి, మాదకద్రవ్యాల మత్తులో భక్తులకు కత్తులు చూపించి, బెదిరించి అమాయకులైన భక్తులను దోచుకోవాలనే పథకంతో బల్కంపేటకు వచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. గతేడాది బల్కంపేట కల్యాణోత్సవంలో జరిగిన నేరాలు, అవాంఛనీయ ఘటనల నేపథ్యంలో ఈ సారి పగడ్బందీగా నిఘా పెట్టినట్టు తెలిపారు. నిందితులను పట్టుకుని విచారించామని, వారి వద్ద నుంచి మారణాయుధాలు, మత్తు పదార్థాలు స్వాధీ నం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల ను శనివారం అరెస్టు చేసి, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహింపట్నం/మహేశ్వరం } 80966 77668
: 80966 77962